# ఆదిలాబాద్ -మంచిర్యాల



సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 12
సెప్టెంబర్ 2024, పేజీలు 09


## 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో 100 శాతం అక్షరాస్యత శాతాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో అక్షరాస్యత శాతం పెంపొందించడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు వివిధ ప్రాంతాలలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 1 లక్ష పైచిలుకు నిరక్ష్యరాస్యులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, ఇందులో మొదటి విడతలో 20 వేల 425 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇందు కొరకు వాలంటరీ టీచర్లను..మిగితా... 5లో

## గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

### - మామూళ్ల మత్తులో ఆబ్కారీ అధికారులు

**జన్నారం, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్మిషన్‌తో కూడిన మద్యం షాప్‌ల మాదిరిగానే ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు వెలిశాయి. ప్రభుత్వం మాత్రం అధికారికంగా బెల్ట్ షాపులు నడపడానికి వీలు లేదు ఒకవేళ నడిపితే చర్యలు తీసుకోవాల్సిన ఆబ్కారీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. బెల్ట్ షాపులు నడపకుంటే మద్యం అమ్మకాలు తగ్గుముఖం పడతాయి. తప్పకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం టార్గెట్ రీచ్ కావాల్సిందే. బెల్ట్ షాపులు గ్రామాల్లో విచ్చలవిడిగా నడుస్తుండడంతో పేద కుటుంబానికి చెందిన వారు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. పొద్దంతా కూలీ పని చేస్తే వచ్చేది రూ.500 అయితే ఆ డబ్బులు ఇంటికి తీసుకెళ్లకుండా మగవారు బెల్ట్ షాపులకి వెళ్లి మందు త్రాగి ఇంటికి వెళ్తున్నారు. కూలి పని చేసిన డబ్బులు ఏవి అని భార్యలు అడిగితే తాగిన మైకంలో ఏదేదో మాట్లాడి భార్యాభర్తల మధ్య కొట్లాటలు జరిగిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి.



మిగితా... 5లో

## స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2025 లో భాగంగా ఇంటింటా సర్వే పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు గత నెల 20వ తేదీ నుండి ఈనెల 20వ తేదీ వరకు కొనసాగిస్తున్న ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమం 59 శాతం పూర్తి అయిందని, పూర్తి స్థాయిలో జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఇప్పటివరకు 699 మంది ఓటర్లు గ్రామాన్ని వదిలి వెళ్లారని, 992 మంది ఓటర్లు మరణించారని, 356 ఓటర్లు ఓటరు జాబితాలో ఫోటోలు సరిగా లేవని, 291 మంది ఓటర్లు రెండుసార్లు ఓటరు జాబితాలో ఉన్నారని బూత్ స్థాయి అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీలోగా



ఇంటింటా సర్వేను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఒకే కుటుంబంలోని ఓటర్లను ఇంటి నెంబరు ప్రకారం ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటా సర్వే కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించి స్పష్టమైన జాబితా రూపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. బూతు స్థాయి అధికారులు యాప్ ద్వారా వివరాలు పొందుపరుస్తున్నారని, వివరాల నమోదులో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదుల

## పరిష్కార వ్యవస్థ పునరుద్ధరణ

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా






వివరాలు 5లో

### వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు

## బజాజ్ అలియంజ్ సహాయం

**మంచిర్యాల,11సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని,రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందన్నారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

సూర్య



# గురుకులంలో నీటి కష్టాలు

**- శుద్ధ నీటి యంత్రాలు లేక**
**బోరు నీళ్లు తాగుతున్న విద్యార్థులు**

**తిర్యాణి,11సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని గిరిజన గురుకులంలో నీటి కష్టాలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకులం భవనం







మండలంలోని చింతపల్లి పంచాయతీ పరిధిలోని నాయక గూడా గ్రామంలోని గుట్టకు అనుకొని ఉండగా అక్కడ పలుమార్లు బోర్ వెల్ వేసేందుకు ప్రయత్నించిన నీళ్లు పడడం లేదు దీంతో పక్కనే ఉన్న నాయక గూడా గ్రామంలోని బోర్ వెల్ కు మోటార్ బిగించి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గురుకులంలో 550 మంది విద్యార్థులు విద్యనభ్యస్తుండగా వారికి బోర్వెల్ ద్వారా అందించే నీరు సరిపోవడం లేదు. దీనికి తోడు కరెంటు పోయిన సమయంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుండడంతో విద్యార్థులు కాలకృత్యాలను తీసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. అంతేకాకుండా పాఠశాలలో ఆరో ప్లాంట్ లేకపోవడంతో బోర్వెల్ నీటిని విద్యార్థులు తాగడానికి కాళ్లకృత్యాలు తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా గురుకులంలో అదనపు తరగతులనిర్మాణం కోసం ఇటీవల పనులు చేపట్టారు అయితే పనులు చేపట్టే క్రమంలో భారీ వాహనాలు గురుకులంకు రావడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి, ఈ గుంతలలో ప్రస్తుతం నీరు నిలో ఉండడంతో దోమలలు అభివృద్ధి చెందుతున్నాయి దీంతో గురుకులంలోని విద్యార్థులకు విష జ్వరాలు వ్యాపించాయి. నాయక గూడా గ్రామంలో రెండే బోర్వెల్ ఉండగా ఒక బోర్డును గురుకుల కు వినియోగిస్తున్నారు దీంతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోర్ వెల్ మరమ్మత్తులు గురైతే ఇబ్బందులు ఎదుర్కొంటామని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం గిరిజనుల విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెబుతున్న క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యల ను పరిష్కరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వీలైనంత త్వరగా నీటి సమస్యను తీర్చి నీటి కష్టాలు లేకుండా చూడాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సిరికొండ సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు రావడంతో మండల కేంద్రంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు శాల్వాతో సన్మాన కార్యక్రమం జరుపుకున్నారు ఈ



కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ రాథోడ్ ఉదయ్ రావు, సునీల్, మునేశ్వర్, విజయ్ కుమార్, నరేష్, రవీందర్, అనంతరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణనాథుడి ఆశీస్సులతో ప్రజల అందరు

## సుఖ సంతోషలతో జీవించాలి

**- మున్సిపల్ చైర్మన్ ఉప్పాలయ్య**

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య పాల్గొన్నారు.వినాయకునికి పూజలు



నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం మున్సిపల్ చైర్మెన్ ఉప్పలయ్య ,అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ



అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని ప్రజల లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎస్ .కిషన్, సదానందం,డైరెక్టర్ లు,తదితరులు పాలుగోన్నారు.

## ఉద్యోగులు నిత్య విద్యార్థులుగా మారాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**
**-ఏఈఓ లకు ప్రశంసా పత్రాలు అందజేత**

**పెంబి, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న రాజ్ కుమార్,కుంటాల మండల విస్తరణ అధికారి పవన్ లు ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ కళాశాల (మేనేజ్)



నుండి వ్యవసాయ విస్తరణ విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సును పూర్తిచేసుకోవడం హర్షణీయం అని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులను జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి అభినందించి వారికి సంబంధిత సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఉద్యోగులు తమ వృత్తి జీవితం లో నిత్య విద్యార్థులుగా మారాలని,కాలంతో పోటీ పడుతూ మారుతున్న సమయం తో పాటుగా అందివస్తున్న నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. కాగా గతంలో ఈ ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులు తాము పనిచేసిన మండలాల్లోని గిరిజన ప్రజల ఆదాయాన్ని పెంచే ఉద్దేశ్యంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, హైదారాబాద్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో తేనెటీగల పెంపకానికి సంబంధించిన కోర్సును కూడా పూర్తి చేసుకుని వచ్చారని ఈ సందర్భంగా డి.ఏ.ఓ గుర్తు చేసుకున్నారు.ప్రతీ ఒక్క ఉద్యోగి కూడా ప్రజాసేవలో అంకితం అవ్వాలని ఈ సందర్భంగా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

### ముని పెల్లి సాయిబాబా ఆలయం వద్ద ఉన్న గణేష్ మండపం వద్ద అన్నదానం

**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**






మండలంలోని మునిపెల్లి గ్రామంలో ఉన్న సాయిబాబా ఆలయం వద్ద గల వినాయక మండపం దగ్గర బుధవారం రోజున భక్తుడు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్య



## గణేష్ నిమజ్జనంలో డీజేలు వాడితే సిజ్ చేసుడే

### - ఎస్సై సతీష్ - డీజే నిర్వాహకుల బైండోవర్

**లక్షెట్టిపేట, సెప్టెంబర్,11,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంతో పాటు మండలంలోని డీజే నిర్వహకులు. బుధవారం 8.మందిని అదుపులోకి తీసుకొని స్థానిక తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. గణేష్ నిమజ్జనం లో.ఎవరు డీజె పెట్టకూడదు అని ప్రభుత్వం . డీజే లకుఅనుమతి ఇవ్వలేదని



ఎవరైనా పెడితే సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## ఆకట్టుకుంటున్న బొజ్జ గణపయ్యలు

**భైంసా రూరల్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలో వినాయక చవితి మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన వివిధ గణపతి విగ్రహాలు





ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా ప్రతిరోజు ఆనందోత్సాహాల మధ్య నవరాత్రి వేడుకలను ప్రజలు నిర్వహిస్తున్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**భైంసా రూరల్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పంచగుడి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి సంస్కారాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సామాజిక స్పృహ కలిగి, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. దివ్యాంగుడైన మహేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,సురేష్ ఉపాధ్యాయులు వంత్తన్న, గణవతి, శ్రీనివాస్, గజ్జరాం రజిత, గంగాధర్, గౌతమ్, రజిత, వందరి, రాజేశ్వర్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**జైనూర్ సెప్టెంబర్11 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలం నాగల్కొండ దేవారిగూడ గ్రామంలో బుధవారం వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు గ్రామంలో భక్తి శ్రద్ధలతో మానంగా జరుపుకున్నారు ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వివిధ రకాల గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు



నిర్వాహకులు గణవతి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉరేగింగుగా తీసుకువెళ్లి శోభ యమనంగా అలంకరించిన మండపాల్లోకి తీసుకెళ్ళారు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు మరోవైపు ఇండ్లలలో వినాయకుడి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.త్రినేత్ర యూత్ సభ్యులు మరియు గ్రామం ప్రజలు కుంరం చిట్రూ పటేల్ కుంరం చిన్ను యూత్ ప్రెసిడెంట్ పాలుగోన్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీలు చొరవ చూపాలి

### - వందే భారత్ రైలు బెల్లంపల్లి, మంచిర్యాలలో ఆపాలి

### - ఎంసిపిఐ యుపార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్.

### సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో సబ్బని రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీన నాగపూర్ నుండి సికింద్రాబాద్, కు వందే భారత్, రైలు ని దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభిస్తున్నారని, దీనిని మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ లో ప్రారంభమై సేవాగ్రం, చంద్రాపూర్, బల్లార్షా, స్టేషన్లలో నిలుపుదలకు అవకాశం ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో రామగుండం, కాజీపేట లకు మాత్రమే నిలుపుదల ఇవ్వడం చాలా బాధాకరమని తెలిపారు. అదేవిధంగా, బొగ్గు గనుల నిలయం, కార్మిక క్షేత్రమైన మంచిర్యాల జిల్లాలోని మెయిన్ స్టేషన్లైనా బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్ల నుండి వేలాదిమంది కార్మికులు కర్షకులు, విద్యార్థులు మహిళలు వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు వివిధ అవసరాల రీత్యా మహానగరాలైన వరంగల్, సికింద్రాబాద్, హైదరాబాద్, లకు వెళ్తూ వస్తుంటారని, సరైన సమయాలలో రైళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొన్ని రైళ్లు వెళ్లేటప్పుడు మాత్రమే ఆపుతున్నారని, కొన్ని రైలు ఆపడం లేదని, కొన్ని రైళ్లకు నిలుపుదల లేదని, ఉన్న రైళ్లకు భోగి లేక ప్రజలు అవస్థలు పడుతు నిలుచుని కొన్ని వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నాఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీ, లు చోద్యం చూస్తున్నారని తెలిపారు. వీరికి ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే వందే భారత్ రైలు పాటు ఇతర రైళ్ళను బెల్లంపల్లి మంచిర్యాలలో ఆపేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రయాణికుల సౌకర్యార్థం బోగీలు పెంచాలని, రైళ్లలో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎం సిపిఐయు,పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం, తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎం సిపిఐయు, పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, ఎల్తూరి సురేష్, పెరుక శ్రీనివాస్, ఆకాష్, అన్వేష్తదితరులు పాల్గొన్నారు.



## అమరుల త్యాగాలు మరచిపోము

**జన్నారం, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

విధి నిర్వహణలో రకరకాల కారణాలతో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోమని జన్నారం, ఇంధనపల్లి రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, హాఫీజొద్దీన్ లు అన్నారు. ప్రపంచ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం జన్నారం అటవీ డివిజన్ కార్యాలయ ఆవరణలో అమరుల



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా జెండాను ఆవిష్కరించి పలు వీధుల గుండా అటవీ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, హాఫీజొద్దీన్ లు మాట్లాడుతూ అడవిని కాపాడటంలో అటవీ అధికారులు రాత్రి పగలు అనే తేడా లేకుండా విదులు నిర్వహిస్తున్న సమయంలో అటవీ స్మగ్లర్ల చేతిలో అనేకమంది అధికారులు హతమయ్యారని వారి అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు.

## విద్యుత్ మీటర్లు లేని ప్రజలకు రూ.825కే మీటర్ల

**చింతలమానేపల్లి,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోనీ అంబగట్ట , ఆడేపల్లి గ్రామలలో బుధవారం పేదరిక కుటుంబాలకు విద్యుత్ మీటర్లు రూ.825కే మీటర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు డిఇ నాగరాజు , ఏఇ



రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా డిఇ నాగరాజు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న కుటుంబాలు కొత్తగా ఇళ్లు నిర్మించుకొని విద్యుత్ మీటర్ బిగించుకోని వారికి ప్రభుత్వం రూ.825కే మీటర్లు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే..ఈ అవకాశం సెప్టెంబర్ 15 తారీకు వరకు ఉంటుంది. వినియోగదారులు విద్యుత్ మీటర్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణంగా మీటర్ల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలనీ సూచించారు. సెప్టెంబర్ 15 వరకు సిబ్బంది గ్రామాల్లో తిరిగి మీటర్లు లేని పేదలను గుర్తిస్తారు. కానీ ప్రస్తుతం సిబ్బందికి డబ్బులిస్తే నేరుగా రశీదు తీసుకునే వెసులుబాటు ఉంది. వారు గృహజ్యోతి కోసం ఈ నెల 17న మొదలయ్యే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధన సమావేశం

**బోథ్, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలకేంద్రంలోని వ్యవసాయ మర్కెట్ కమిటీ యొక్క సాధన సమావేశం బుధవారం వ్యవసాయ మార్కెట్టు చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాబోయే సీజన్లో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైతు పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి,అకాల వర్షాలకు తడవకుండా పంటలను భద్రపరచడానికి తీసుకునే చర్యల గురించి,అభివృద్ధి పనుల గురించి చర్చించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొడ్డు గంగరెడ్డి,వైస్‌చైర్మన్ ఆడే వసంతరావు,సభ్యులు,మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



## కరెంట్ మీటర్ క్రమబద్ధీకరణపై అవగాహన

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ కాగజ్ నగర్ డివిజన్ కౌటాల సెక్షన్, చింతలమానెపల్లి మండలం లోని సెయింట్ కాలనీ గంగపూర్ లో బుధవారం నిర్వహించిన అనధికార అన్మీటర్డ్ సర్వీస్ల క్రమబద్ధీకరణపై అవగాహన కార్యక్రమం డి ఈ, ఓ పి కాగజ్నగర్ నిర్వహించారు. అలాగే గ్రామస్తుల వద్ద నుండి వచ్చిన 20 దరఖాస్తులు , మీటర్ల అమరిక జరుగుతోందని ఏఈ తెలిపారు. గ్రామస్తులకు తమ



ఇంటికి కొత్త మీటర్లు కావాలనుకునేవారు దగ్గరలోని సబ్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చాపిల సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ డీలర్ షాపును

## తనిఖీ చేసిన తహశీల్దార్

**నేరడిగొండ ,సెప్టెంబర్11 ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర జాతీయ ఆహార భద్రత పౌరసరఫరాల శాఖ ప్రతినెల తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న



రేషన్ ను అర్హులైన లబ్దిదారులకు సక్రమంగా అందించాలని మండల తహశీల్దార్ ఎంఏ కలిమ్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని రేషన్ షాపును మండల తహశీల్దార్ ఎంఏ కలిమ్ ఆకస్మిక తనిఖీలు చేశారు.రేషన్ షాప్ తీరుతెన్నులను స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.నిర్ణీత సమయంలో లబ్దిదారులందరికి రేషన్ అందేవిధంగా చూడాలని అన్నారు.తహసీల్దార్ తోపాటు ఆర్ఐ నాగోరావు ఉన్నారు.

### మూగ జీవాలకు

## వ్యాధి నిరోధక పిపిఆర్ టీకాలు

**నేరడిగొండ, సెప్టెంబర్11, సూర్య మేజర్ న్యూస్**

మూగాజీవాలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా పాడి రైతులు దగ్గరుండి మేకలు గొర్రెలకు ఉచిత వ్యాధి నిరోధక పిపిఆర్ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారులు డా.జీవన్,డా.సునీల్ కుమార్ అన్నారు.బుధవారం రోజున మండలంలోని బొండిడి అరెపల్లి గ్రామాల్లో పశువైద్య సిబ్బంది వెల్లి పి పీఆర్ వ్యాక్సిన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఇందులో భాగంగా 688 గొర్రెలు,408 మేకలకు మొత్తం1096జీవాలకు పిపిఆర్ టీకాలు వేశారు.ఈ కార్యక్రమం ఈనెల20వరకుకొనసాగుతుంది పాడి రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విఎల్ఓ వెంకన్న ఎల్ఎస్ఏ అరుణ్ కుమార్ విఎ నరేందర్ గోపాలమిత్రాలు శివప్రసాద్ సురేష్ జంగు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టియుసి యూనియన్ బాయిబాట కార్యక్రమం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఆర్.కె.7 గనిలో బాయిబాట కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. మైన్ లో వెంటిలేషన్ సమస్య ఎక్కువ ఉండటం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారని పని స్థలాలలో



గాలి లేక అస్వస్థత గురి కావాల్సి వస్తుందని, మైన్ లోపల నడిచి మాన్ రైడింగ్ చైర్స్ చాలా ఉన్నప్పటికీ 40-50 మాత్రమే నడుస్తున్నాయని చేర్స్ రబ్బర్లు వాటికీ సంబంధించిన సామాన్ లేక పక్కన వేయడం జరిగిందని,టింబర్ మెన్ కార్మికులను నలుగురు ఇవ్వాల్సింది ముగ్గురిని ఇస్తున్నారని నామ్స్ ప్రకారం ఇవ్వడం లేదని పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. నాయకులు కార్మికులతో మాట్లాడుతూ ఐఎన్టియుసి యూనియన్ ను కార్మికులు యూనియన్ ఎన్నికల్లో 6 డివిజన్లలో గెలిపించడం జరిగిందని గుర్తింపు హోదా రానప్పటికీ కూడా యూనియన్ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఒక్కొక్కటిగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించడం జరుగుతుందని అందులో భాగంగా ఈనెలలో లాభాల వాటాను ప్రకటన చేపించి వచ్చే నెలలో ఇప్పిస్తామని,అలవెన్సుల మీద ఇన్కమ్ టాక్స్ను తిరిగి కార్మికులకు చెల్లించడానికి,నూతన కొత్త గనులు రావడానికి యూనియన్ పెద్దలు జనక్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సిఎండీతో అనునిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని కావున కార్మికులు విషయాలు గమనించాలని కార్మిక సమస్యలు పరిష్కరించడంలో ఐఎన్టియుసి యూనియన్ ఎప్పుడు ముందుంటుందని వివరించడం జరిగింది.కార్మికులు చెప్పినటువంటి సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లి మాట్లాడగ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు బీమ్రావు, గరిగ స్వామి, తిరుపతి రెడ్డి,లాగాల శ్రీనివాస్,ఏరియా నాయకులు వెంకటేశ్వర్లు,భూపతి అశోక్,రాకేష్ రెడ్డి,సత్యనారాయణ,మైన్ పిట్ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణేష్ నిమజ్జన

**సిరికొండ సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

ఘనంగా గణేష్ నిమజ్జన ప్రశాంతంగా నిర్వహించారు సిరికొండ మండలంలోని సుంకిడి రాజంపేట జాకిర్ గూడ రీమ్మ తిమ్మాపూర్ తదితర గ్రామంలో బుధవారం గణేష్ నిమజ్జన సందర్భంగా గ్రామస్తులు తమ గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు



నిర్వహించి గణేష్ నిమజ్జన సందర్భంగా ఐదు రోజులు కొనసాగింది ఈ సందర్భంగా గ్రామ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి గణేష్ నిమజ్జనానికి ఊర్లు లో తిరుగుతూ పూజలు నిర్వహించి గ్రామస్తులు గ్రామ యువకులు మహిళలు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో ఆటపాటలతో తమ సంస్కృతి పద్ధతి ప్రకారం ఘనంగా జరుపుకున్నారు.



## సుంకిడి స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన ఇంచార్జీ తహశీల్దార్ ఉపేంద్ర

### - మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

**సిరికొండ ,సెప్టెంబర్ 11 ,సూర్య మేజర్ న్యూస్,**

మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి కృషి చేయాలని మండల ఇంచార్జ్ తహశీల్దార్ ఉపేంద్ర అన్నారు. బుధవారం సుంకిడి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి అధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత



సమాఖ్య సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ మహిళా సంఘాలు అభివృద్ధి కృషి చేయాలి మహిళా సంఘాలులతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళ సంఘాలులతో అభివృద్ధి కృషి ముందుకు సాధించాలి ప్లాస్టిక్ను నివారిద్దం పరివర్ణాన్ని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఐకేపీ మండల స్పెషల్ ఆఫీసర్ డీపీఎం సుగంధ, ఏపీఎం సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారులు విల్లాస్, దేవిదాస్, గ్రామ పటేల్ మెస్రం గోపీ చంద్, మాణిక్ రావ్ నాయక్, మహజన్ ,సిడం జంగు, పంచాయతీ కార్యదర్శి, సీసీలు లక్ష్మణ్, రామారావు, కౌసల్య, అనసూయ, వివోలు, కొతమబాయి, రాజు, సిరికొండ మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రజీత, సుంకిడి గ్రామ సంఘం అధ్యక్షురాలు శాంతాబాయి, మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల ఉపాధ్యాయునికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్

**ఇచ్చోడ, సెప్టెంబర్,11సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని మైనార్టీ గురుకులంలోని పిజిటి బయాలజీ గా విధులు నిర్వహిస్తున్న మొకిరాల మహేష్ కు వృక్షశాస్త్ర విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించింది. ఫైటో కెమికల్స్ ఏనాలసిస్ అండ్ సిల్వర్ నానో పార్టికల్స్ ఫ్రొం రివియ హైపో క్రాటరి ఫార్మిస్ ఇట్స్ బయాలజికల్ అప్లికేషన్స్ అను అంశంపై పరిశోధనలు చేశాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని అభినందించాడు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఈ విజయంలో సహకారం అందించిన ప్రొఫెసర్ కమలాకర్ కి తెలిపారు. అంతే కాకుండా వెన్నుదన్నుగా ఉన్న కుటుంబ సభ్యులకు సహ



ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామం నుండి పీహెచ్డీ పొందిన తొలి వ్యక్తిగా తను కావడం. చాలా సంతోషాన్ని ఇచ్చిందని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఇంతటి విజయాన్ని అందుకోవడం. చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్,ముజాహిద్, సయ్యద్,ఇలియాస్ అలీ,రాజశేఖర్ రెడ్డి,నుమన్,సంతోష్,ఉమాకాంత్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# 100 శాతం అక్షరాస్యత సాధన దిశగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



గుర్తించి వారి ద్వారా వయోజనులకు విద్యాభ్యాసం అందించి అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృత్తి శిక్షణ కేంద్రాల ద్వారా ఆకర్షించి వయోజనులను విద్యావంతులుగా మార్చాలని, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో గల శిక్షకులను గుర్తించి వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఆన్లైన్ టీచింగ్, లర్నింగ్, అసెస్మెంట్ యాప్ ద్వారా నిరక్షరాస్యులు,వాలంటరీ శిక్షకుల వివరాలు నమోదు చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ యాప్ ద్వారా డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు,పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసుకొని స్వచ్ఛందంగా నిరక్షరాస్యులకు విద్యాబోధన చేయవచ్చని తెలిపారు.వాలంటరీ టీచర్లకు 30 అక్షరాలతో కూడిన అక్షరమాలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,100 రోజులలో మొదటి విడతలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలని తెలిపారు.ఎస్.సి.,బి.సి.సంక్షేమశాఖల ఆధ్వర్యంలో నిర్వహించే వసతిగృహాల ఏర్పాటు కొరకు భూమిని గుర్తించేందుకు సంబంధిత రాజస్వ మండల అధికారులు, తహశిల్దార్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పునరుద్ధరణ

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

ఆదిలాబాదు,11సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పునరుద్ధరణ,అదిలాబాద్ జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం వికేంద్రీకృత యంత్రాంగాన్ని పైలెట్ చేయుటకు బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మట్ , ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలసి బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజాపాలన కార్యక్రమాన్ని డిసెంబర్లో ప్రారంభించడం జరిగిందనీ, ప్రజల నుండి మంచి స్పందన, ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్న నేపథ్యం లో ఈ వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తరింప జేయాలనే ఉద్దేశంతో వికేంద్రీకరణ వైపు అడుగులు వేస్తోందనీ, అందుకు ముందుగా అదిలాబాద్ జిల్లా ను పైలెట్గా ఎంచుకొని జిల్లాలోని మూడు మండలాలు అయిన బోథ్, ఇంద్రవెల్లి, తలమడుగు , డివిజన్ పరిధిలో అదిలాబాద్, ఉట్నూర్, ఐటిడిఏ ఉట్నూర్, గ్రామస్థాయిలో బోథ్ మండలంలోని సోనాల, ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్, తలమడుగు మండలంలోని కజ్జర్లలో మొత్తం 9 కేంద్రాలలో ప్రజావాణిని ప్రారంభించనున్నట్లు జిల్లా పాలనాధికారి తెలిపారు.పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడానికి సమర్థవంతమైన, అందుబాటులో ఉండే సమయానుకూలమైన యంత్రాంగాన్ని నిర్ధారిస్తూ, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను వికేంద్రీకరించడానికి సిఎం ప్రజావాణి ని జిల్లాలో పైలట్ అమలు చేస్తున్నట్లు జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు.ఇది గౌరవానికి అనుగుణంగా ఉందని, పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే సీఎం ధ్యేయమన్నారు.ఇందులో భాగంగా, జిల్లా, డివిజన్ మండల స్థాయిలలో అన్ని శాఖలలో ఫిర్యాదుల పరిష్కార అధికారులను (జిఆర్ఓ) నియమించడం జరుగుతుందని,ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడం,స్థానిక స్థాయిలో సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.పౌరులకు మరింత మద్దతుగా, జిల్లా, డివిజన్, మండల, గ్రామ పంచాయతీ స్థాయిలలో పైలట్ ప్రాతిపదికన 10 ఇన్ఫర్మేషన్ అండ్ ఫెసిలిటేషన్ సెంటర్లు (ఐఎఫ్సిలు) ఏర్పాటు చేయబడతాయనీ, ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అక్కడి ప్రజావాణి వ్యవస్థను ఏర్పాటు చేయుటకు కావలసిన ఏర్పాట్ల కు సంబంధించి సాధ్యాసాధ్యాలు నివేదిక రూపం లో సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్స్ కిసాన్ మిత్ర బృందం జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మండల , జిల్లా స్థాయి అధికారులు హాజరై వారి యొక్క అనుభవాలను తెలియజేశారు.ఇప్పుడున్న ప్రజావాణి వ్యవస్థలో పారదర్శకత పెంచుటకు ఈ వ్యవస్థను బలోపేతం చేయుటకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.ఈ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు జిల్లాలోని సంబంధిత అధికారులకు శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందనీ,ఈ పైలట్ ప్రాజెక్ట్ సజావుగా సాగేందుకు సమన్వయం , పర్యవేక్షించేందుకు జిల్లా నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని, అక్టోబర్ లో ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి ప్రయోగాత్మకంగా తలమడుగు, బోథ్, ఇంద్రవెల్లి మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టుకు మద్దతుగా, స్టేట్ నోడల్ అధికారి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సిజిజి) నుండి సాంకేతిక సహాయంతో, సమర్థవంతమైన ఫిర్యాదుల నిర్వహణ కోసం ఆన్లైన్ పోర్టల్ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తారు.కిసాన్ మిత్ర, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్, దేశ్పాండే ఫౌండేషన్, సఫర్ వంటి స్థానిక పౌర సమాజ సంస్థల సహకారంతో ఈ ప్రయోగాత్మక ప్రయోగం నిర్వహించబడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ. వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

## - మామూళ్ల మత్తులో అబ్కారీ అధికారులు

మొదటి పేజీ తరువాయి...




అంతేకాకుండా బెల్ట్ షాపుల్లో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ పెద్ద మనుషులకు కొంత డబ్బులు ఇచ్చి ఇష్టానుసారంగా బెల్టు షాపులు నడిపించుకుంటే అబ్కారీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బెల్టు షాపులు రాత్రి 12 గంటల వరకు నడుపుతున్నట్లు సమాచారం. మద్యం సేవించి నడవలేక రోడ్లపై పడిపోయిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. దాదాపు ప్రతిరోజు లక్షెట్టిపేట అబ్కారీ అధికారులు గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేసి వెళ్తున్నారే కానీ కేసులు నమోదు చేసిన దాఖలాలు లేకపోవడం విచారకరం. అదేవిధంగా గ్రామాల్లో అబ్కారీ అధికారులు దాడులు చేసి నాటు సారా తయారు చేయడం, విక్రయించడం వారిని అదుపులోకి తీసుకొని ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. నాటు సారా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకునే వారి వద్ద నుంచి నెల నెల మామూలు పుచ్చుకొని నామమాత్రపు దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదేమిటి అని అడిగిన వారితో ఏదో సర్ది చెప్పి వెళుతున్నట్లు సమాచారం. మండలంలో నాలుగు బ్రాండ్ షాపులు ఉండగా ఇంధనపల్లిలో ఒకటి, జన్నారంలో మూడు ఉన్నాయి. బ్రాండీ షాపుల ముందు యజమానులు శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బ్రాండీ షాపుతో పాటు పర్మిషన్ – సిట్టింగ్ రూమ్ లో ముందు చేస్తే దుర్వాసన వస్తుంది. చెత్తాచెదారంతో ఎండిపోయిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల రకరకాల అనుమానాలకు తావిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అనేకమంది జ్వరాల బారిన పడి ఆసుపత్రిలో చేరిన విషయం అందరికీ తెలిసిందే. గతంలో బ్రాండీ షాపుల ముందు చెత్తాచెదారం ఉంటే ఆయా గ్రామాల కార్యదర్శిలు జరిమానాలు విధించిన సంఘటనలు సైతం ఉన్నాయి. కానీ ఇప్పుడు అలా చేయకపోవడం ఏమిటని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ రూములలో ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ తో క్లీన్ చేసి శుభ్రంగా ఉంచాలి. బయట సైతం ప్లాస్టిక్ కవర్లు ఇతర చెత్తాచెదారం ఉండడంతో దోమలు అధికమై వ్యాధుల బారిన పడాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇప్పటికైనా అబ్కారీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్ షాపులు నడుపుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అలాగే బ్రాండి షాపుల ముందు శుభ్రంగా ఉండేటట్లు గ్రామ కార్యదర్శులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో లక్షెట్టిపేట అబ్కారీ సీఐ నర్సింలును సంప్రదించగా నాటు సారా స్థావరాలపై అనేకసార్లు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బెల్ట్ షాపుల పట్ల సైతం దృష్టి సారిస్తున్నామని చెప్పి చెప్పనట్లు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్



జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణ దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని ఈ.వి.ఎం. గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణ దిశగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపరిచిన 2024 పార్లమెంట్ ఎన్నికలలో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గదిని తెరిచి రాజకీయ పార్టీల సమక్షంలో తెరిచి బందోబస్తు మధ్య ఈ.వి.ఎం లను గోదాముకు తరలించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు.గోదాము వద్ద పటిష్టమైన భద్రత కల్పించడంతో పాటు సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

గురువారం 12 సెప్టెంబర్ 2024

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి



### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,11సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాకు సంబంధించి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్.-2025 ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా జిల్లాకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేని జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఆగస్టు 20 నుండి అక్టోబర్ నెల 18వ తేదీ వరకు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమం 50 శాతం పూర్తయిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 2, 3 ఎపిక్ కార్డులు ఉన్న వారి వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒకే కుటుంబానికి చెందిన వారందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మరణించిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు నిబంధనల మేరకు నోటీసులు జారీ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, జాబితాలో నాణ్యత గల ఫొటోలను నమోదు చేయడం, పోలింగ్ కేంద్రాలలో సెక్షన్, పార్ట్ నంబర్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే ప్రాంతాల అనుమతులు పొందాలని తెలిపారు. అక్టోబర్ 19 నుండి 28వ తేదీ వరకు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 1 నుండి 8 వరకు అందిన దరఖాస్తులు పరిశీలించి ముసాయిదా జాబితా తయారు చేసి అక్టోబర్ 29వ తేదీ వరకు ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీ నుండి నవంబర్ 28వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 24వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు పూర్తి వివరాలు ఎన్నికల సంఘానికి నివేదించి అనుమతి పొందిన అనంతరం జనవరి 6,2025వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు జనవరి



1, ఏప్రిల్ 1,జూలై 1, అక్టోబర్ 1 లను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, జనవరి 1, 2025 నాటికి 18 సం.ల వయస్సు నిండే వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో 3 లక్షల 22 వేల 103 మంది పురుషులు, 3 లక్షల 28 వేల 549 మంది మహిళలు, 45 మంది ఇతరులు,39 మంది ఎన్.ఆర్.ఐ.లు, 677 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున నియమించి ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### నేషనల్ అచీవ్ మెంట్ సర్వే 2024లో

## జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

నేషనల్ అచీవ్ మెంట్ సర్వే 2024లో మన జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలు, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వేలు భాగంగా 3, 6, 9 తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారని, రాండమైజేషన్



ప్రకారం జిల్లాలో 10 పాఠశాలలను ఎంపిక చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తదనుగుణంగా విద్యార్థులను ఆ దిశగా సిద్ధం చేయాలని,నాణ్యమైన విద్యను అందించాలని,4 మాక్ టెస్టులు,7 వారాంతపు పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు భాషా పరమైన సబ్జెక్టులు, గణితం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా నిర్వహించే పరీక్షలలో జిల్లాను ముందు వరసలో నిలపాలని అన్నారు. ప్రతి తరగతి గదిలో కనీస అభ్యాసన సామర్థ్యాల పోస్టర్స్ అందుబాటులో ఉంచాలని, ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, రెగ్యులర్ పిరియడ్ తో పాటు ఒక అదనపు పీరియడ్ తీసుకొని విద్యార్థులతో మరింత సాధన చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

### - అటవీ రేంజ్ అధికారి పూర్ణ చందర్.



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

అడవుల పరిరక్షణ కొరకు పనిచేస్తూ అసువులు బాసినఫారెస్ట్ అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి పూర్ణచందర్ తెలిపారు. అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ఫారెస్ట్ డివిజనల్ అధికారి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ కార్యాలయ సూపర్డెంట్ జి రామకృష్ణ, డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్ నాయక్, సతీష్, గౌరీ శంకర్, బీట్ అధికారి శంకర్ రాథోడ్ కార్యాలయ సిబ్బంది రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

---

### తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టి ఎన్ జి ఓస్ మంచిర్యాల జిల్లా నాయకులు

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య పాలుగోన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీహరి మంచిర్యాల జిల్లా తరఫున కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని,ఎన్నికల విధులలో వెళ్లిన తహసీల్దార్ లను వారి సొంత జిల్లాలకు పంపాలని,రీ డిప్లాయ్డ్ విఆర్ఓలు,వి ఆర్ ఏ లను మాతృశాఖకు పంపాలని వారి జీతాలను నెలనెలా చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వ్యవస్థను రద్దుచేసి పాత పెన్షన్ వ్యవస్థను అమలు చేయాలని,317 జి ఓ బాధితుల సమస్యలు పరిష్కరించాలని,పిఆర్సి అమలు



చేయాలని,పెండింగ్లో ఉన్న 4 డిఏ లను ఎ ా ం ట న ే ఇవ్వాలని,ఉద్యోగుల ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం చేయాలని సమావేశం లో కోరారు.

---

### బంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - పాఠ్యపుస్తకాలు అముతున్న ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

నూతనంగా విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా వివిధ ప్రైవేటు పాఠశాలల యాజాన్యాలు విద్యార్థులను మరియు వారి తల్లి తండ్రులను నిలువు దోపిడి చేస్తున్నారు. ఆ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.విద్యా సంవత్సరం ప్రారంభం ఆవకముందే అడ్మిషన్ ఫీస్ పేరుతో వెలకి వెలు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి మరియు జిల్లా వ్యాప్తంగా సరైన అనుమతులు మరియు సరైన భవనాలు కూడా లేకుండా నడుస్తున్నా పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి అన్ని జిల్లా విద్యా అధికారి యాదయ్య కు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్ ఫిర్యాదు చేయడం జరిగినది.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, వాటర్ ట్యాంక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన నిత్యవసర వస్తువులు, తాజా కూరగాయలు వినియోగించాలని, ప్రభుత్వం అందించిన మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.





పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. హరిత హారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. నూతనంగా మంజూరైన పాఠశాల భవనాల నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, వార్డెన్ కిషన్, పి. డి.మధుసూదన్ , ఉపాధ్యాయులు జాదవ్ కిరణ్ కుమార్, ప్రేమ లత, అనిత , లక్ష్మీనారాయణ,,గోపాల్, జాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### దాడికి గురైన విద్యార్థులకు

# వెంటనే న్యాయం చేయాలి

## - విద్యార్థి సంఘాలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పాలిటిక్నిక్ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం ఫ్రెషర్స్ పార్టీ జరుగుతుండగా ఇయర్ ఫస్ట్, థర్డ్ ఇయర్ అబ్బాయిల మధ్య చిన్న గొడవ జరగగా ఫస్ట్ ఇయర్ చదువుతున్న లోకల్ విద్యార్థి బయటి వ్యక్తులను తీసుకువచ్చి ముగ్గురు విద్యార్థులను విచక్షణ రహితంగా దాడి చేయడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకున్నారు. ఈవిషయమై బుధవారం ఉదయం కళాశాల ఎదుట విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయగా విద్యార్థి సంఘాలు నాయకులు ప్రిన్సిపాల్ ని ప్రశ్నించగా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థులకు మద్దతు పలికి నిరసన తెలిపారు. ఇలాంటి సంస్కృతి విడనాడి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో బయటి వ్యక్తులు కలిసి దాడి చేస్తావుంటే విద్యార్థులకు ఎవరు రక్షణ కల్పిస్తారని అని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన బయటి వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని విద్యార్థులు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు మురళీ శ్రవణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



### పేద విద్యార్థులకు చదువు కొరకు

# ఆర్థిక సహాయం అందజేత

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకు చెందిన ఇద్దరు పేద విద్యార్థులకు చదువు కొరకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్య నాయక్ తో కలిసి డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం పూలారా గ్రామానికి చెందిన మర్సుకోల బాదిరావు కుమారుడు కృష్ణ బి– టెక్ ప్రథమ సంవత్సరం ఐ. ఐ. టి. రాయచూర్-కర్ణాటకలో, వాంకిడి మండల కేంద్రానికి చెందిన దుర్గం మహేందర్ కుమారుడు అర్జున్ బి– టెక్ ప్రథమ సంవత్సరం ఐ. ఐ. టి. జోధ్పూర్ లో



చదువుతున్నారని, వీరి చదువు కొరకు ల్యాప్ టాప్ కొనుగోలు చేసేందుకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున డి.ఎం.ఎఫ్.టి. నిధుల నుండి ఆర్థిక సహాయం క్రింద చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### చంద్రవెల్లి సోమేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

### - గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గ్రామంలోని ట్రాక్టర్స్ ఓనర్ అందరూ ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ముందుగా ఆలయ పూజారి కొమ్మెర మహాదేవ శర్మచే విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ హాజరై స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు పూదరి నాగేష్ గౌడ్, అధ్యక్షుడు కళ్యాణం గణేష్, కోశాధికారి కొండపల్లి అంజన్ కుమార్, ట్రాక్టర్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా భావించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి ప్రజలు వివిధ రకాల వైద్య సేవల కొరకు ప్రైవేట్ ఆసుపత్రులకు వస్తుంటారని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సరైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. విష జ్వరాల సంబంధిత వైద్య సేవలను అందించడంతో పాటు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సేవల సంబంధిత ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి - కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

**కడెం,సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలు శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కడెం మండల ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి కోరారు.



బుధవారం కడెం మండలంలోని లింగపూర్ గ్రామంలో గల వినాయక మండపాలను వారు సందర్శించి ఆయ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులే చూసుకోవాలన్నారు. మండప నిర్వహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝరి(బి)తండాలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**తానూర్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఝరి(బి)తండా గ్రామంలో 5వ రోజున గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు,యువకులు,పిల్లలు డిజే తో స్టెప్పులు వేస్తూ గ్రామస్తులు అంత కలిసి శాంతియుతంగా గణేష్ నిమజ్జనాన్ని జరుపుకున్నారు. 5 రోజులపాటు దర్శించుకున్నటువంటి గణనాథుడు యొక్క లడ్డును



ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ ధన్ సింగ్ 10001 రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ ధన్సింగ్,మాజీ సర్పంచ్ రొహిదాస్ రాథోడ్,ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ దాన్సింగ్,విక్రం జాదవ్,ఉప సర్పంచ్ శంకర్,డాక్టర్ సుధాం జాదవ్, రాథోడ్ హరిదాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఅందుబాటులోకి పీజీ కోర్సులు- ప్రిన్సిపల్ కాంపెల్లి శంకర్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

ఈ విద్యా సంవత్సరం 2024-25 నుంచి మొదటి సంవత్సరం నుంచి కాకతీయ యూనివర్సిటీ రెగ్యులర్ పీ జీ తరగతులు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ ,కళాశాల పీ జీ కో ఆర్డినేటర్ మేడ తిరుపతి లు తెలిపారు. ఈ మేరకు బుదవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్ సైన్స్, ఎం.కామ్ కోర్సులు ఇకనుంచి ఇక్కడ అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ నెల 18 వతే దీ నుంచి అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి రెండవ విడత పిజి సీట్ల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరడానికి ఆన్లైన్ ద్వారా సీపీ గెట్ ర్యాంకు కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డులతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లలో 9959269975, 9948075400, 9959539369, 7780418194 సంప్రదించాలని వారుకోరారు.

### విద్యార్థులకు మెరుగైన విద్యను

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**కడెం,సెప్టెంబర్,11, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడతో పాటు గ్రౌండ్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలోని పాఠశాలల,కళాశాలల అభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర



ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలను నెలకొల్పి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాల-కళాశాలలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కారం చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల పరామర్శ, ఆర్థిక సహాయం

దస్తురాబాద్ మండల కేంద్రంలో మండల వాసీ బరిగేల వెంకటేష్,బుత్కూరు గ్రామంలో కోట ప్రభాకర్,ఎర్రగుంట గ్రామంలో అజ్మీరా రాకేష్, మల్లాపూర్ గ్రామంలో మోతే చిన్న మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా గోడిసిర్యాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలిన కుటుంబాన్ని, బుట్టపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా నరేష్ తండ్రి గుండా గంగారాజం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## పిడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**బెజ్జూర్, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచి మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు బెజ్జూర్ పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు



అక్రమంగా నిల్వ ఉన్నాయని పక్కా సమాచారం మేరకు మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని పలువురి ఇంట్లో సోదాలు చేపట్టగా ముగ్గురి ఇండ్లలో మొత్తం 44 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించినట్లు వారు తెలిపారు.రితిక్ ఇంట్లో 22 క్వింటాళ్లు,నౌషాద్ ఇంట్లో 20 క్వింటాళ్లు,సల్మాన్ ఇంట్లో 2 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు.బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జోరుగా గ్రామాలలో బీజేపీ సభ్యత్వ నమోదు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రాచాపూర్, పీచర, పార్ పల్లి గ్రామాలలో బుధవారం రోజున జిల్లా కన్వీనర్ కమల్ నయన్, సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ ఆద్వాల రమేష్, మండల అధ్యక్షుడు గోవర్ధన్ గ్రామాలలో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గుడ్ల రంజిత్, చిన్నయ్య, పోశెట్టి, శ్రీధర్ రెడ్డి, హరీష్ బిజెపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయకునికి పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ



**ఆదిలాబాదు టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని అతిపెద్ద గణేష్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కలిసి పూజలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలో గల కుమార్ జనతా గణేష్ మండలం వద్ద ఉన్న 52 అడుగుల ఎత్తైన గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులకు ఉత్సవ కమిటీ సభ్యులు సాధారణంగా ఆహ్వానం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప దారులు తదితరులు పాల్గొన్నారు.



### ధరణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**



వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కొరకు ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి గూగల్ మీట్ ద్వారా జిల్లాలోని తహశిల్దార్లతో ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల భూ వివాదాలను పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను నిబంధనల మేరకు రెవెన్యూ రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో భౌతికంగా పరిశీలించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని, దరఖాస్తుదారు దరఖాస్తుతో పాటు సమర్పించిన దస్తావేజులు, ధృవపత్రాలను పరిశీలించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తహశిల్దార్, రాజస్వ మండల అధికారి పరిధిలోని దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి రోజు దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు జిల్లా, మండల స్థాయిలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రికార్డులలో మార్పులు, సవరణలు, విరాసత్ లకు సంబంధించిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు.

### సమస్యలు పరిష్కరించాలని

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. పట్టణ పరిధిలోని నార్లాపూర్, దొరల బంగ్లా, పాలచెట్టు, అంగడి బజార్, మార్కెట్ ఏరియాలలో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్ ఏరియా, నార్లపూర్, మందమర్రి బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ వార్డులలో సీసీ రోడ్లు నిర్మించాలని, అన్ని వార్డులలో వీది దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. బస్టాండ్, మార్కెట్ ఏరియాలలో సులభ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, నాయకులు రాంటెంకి దుర్గరాజ్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో నూతనంగా డీ అడిక్షన్ సెంటర్ (మత్తు పదార్థాల విముక్తి కేంద్రం) ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్



**నిర్మల్ సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

మద్యానికి, మత్తు పదార్థాలకు బానిసైన వారికి అత్యుత్తమ వైద్య సేవలందించేందుకు డి- అడిక్షన్ సెంటర్ ఎంతగానో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ సెంటర్ (మత్తు పదార్థాల విముక్తి కేంద్రం) ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసైన వారిని డీ అడిక్షన్ సెంటర్లో చేర్పించడం వలన వారిని మత్తు పదార్థాల నుండి పూర్తిగా దూరం చేయవచ్చునని తెలిపారు. డి అడిక్షన్ సెంటర్ ఆరు పడకలతో, అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందని, మానసిక వైద్య నిపుణులు, మాదకద్రవ్యాలను అలవాటును మాన్పించే నిపుణులైన వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తూ మత్తు పదార్థాల అలవాటును దూరం చేసేందుకు తోడ్పడుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మత్తుపదార్థాలకు బానిసైన వారిని ఇక్కడ చేర్పించేందుకు రెవెన్యూ, వైద్య, పోలీసు శాఖల సహకారంతో బాధితులను డి అడిక్షన్ సెంటర్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమీపంలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైన వారు ఉంటే అడిక్షన్ సెంటర్లో చేర్పించాలని, మత్తు పదార్థాల నుంచి విముక్తి పొందవచ్చు అని తెలిపారు. అలాగే ఓపి స్లిప్పుల పంపిణీ కేంద్రము, పలు విభాగాలను పరిశీలించి వైద్యులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవల పట్ల అవగాహన కలిగేలా ఆసుపత్రిలో సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు అవుట్ పోస్టును నిరంతరం కొనసాగించి, మెరుగైన భద్రతను కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి సీజనల్ వ్యాధులు వాపిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రిలో అధిక సంఖ్యలో చేరుతున్న రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక బోధన గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ నకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్, వైద్యులు సురేష్, సమత, పవన్, అరుణ్, సురేష్, అధికారులు విజయ, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

### శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్రనిలయం పాఠశాలలో బుధవారం గణేష్ నిమజ్జనం వేడుకలను ఘనంగా నిర్వహించారు.గణేష్ చివరి రోజు పూజలో పాఠశాల సమితి అధ్యక్షులు శైలేష్ మాశెట్టివార్,పాఠశాల ప్రబంధకారిని ఉపాధ్యక్షులు



మెంచు గంగయ్య,పాఠశాల కార్యదర్శి కట్కం సాయినాథ్,సమితి సభ్యులు చందులాల్,చౌండీ రాజేశ్వర్,భైంసా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండెపు కాశినాథ్,మహిషా వి హెచ్ పి కార్యదర్శి శివవకుమార్,పాఠశాల అకడమిక్ ఇంచార్జీ ఎస్.పోతన్న, ఆచార్యులు తివారీ,విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా కొనసాగింది.

### ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**



ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణ ఏఎస్ఐ మాజీద్ ఖాన్ సూచించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ (ఎస్వీ)ఏరియాలో కల ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండపాన్ని బుధవారం ఆయన సందర్శించి, వినాయక మండపం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏఎస్ఐ మాజీద్ ఖాన్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు వారి సూచన మేరకు సీసీ కెమెరాను ఏర్పాటు చేసిన వినాయక మండలి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు ఎండి ఖాసీం, జాడ క్రాంతికుమార్, రాంసింగ్ , మేకల సాయి కుమార్, భీమా గణేష్, మేకల అరుణ్ కుమార్, కిందింటి కుమార్, రాజు శర్మ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, హోం గార్డు దాసరి శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.

### బిజెపి సభ్యత్వాన్ని జయప్రదం చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీలో అందరూ సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కన్నెపల్లి మండల కేంద్రములో ఏమాజి ప్రారంభించారు. కన్నెపల్లిలో బిజెపి మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, మాజీ సర్పంచ్ పుల్లూరు రాజయ్య, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అజ్మీరా శ్రీనివాస్, గోమస దేవాజీ తదితరులు పాల్గొన్నారు.

### 150 ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రకటించిన డిఇఓ అంతర్యమేమిటో ప్రకటించాలి - పీడీ ఎస్ యూ

**నిర్మల్ సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి జిల్లాలో 150 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రకటించి అవార్డ్స్ ఇవ్వడం జరిగింది దీని వెనకాల గల కారణాలు ఏమిటి, జిల్లాలో 150 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయడం,పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి, కావున దీనిపై పూర్తి వివరణ డిఇఓ ప్రకటించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా బిట్ కాయిన్ అక్రమ వ్యాపారానికి సంబంధించిన టీచర్లపై చర్య తీసుకోకపోవడం గల కారణాలు ఏమిటని ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులను అరెస్టు చేసి, సస్పెండ్ చేయడం తప్ప మిగిలిన ఉపాధ్యాయులపై చర్యలు ఏవని బిట్ కాయిన్ వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయులను కాపాడడానికి డిఇఓ వల పన్నుతున్నాడని అన్నారు, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ విధులను పక్కనపెట్టి వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు రాజు, గంగాధర్, నవీన్, లాల్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

